# సైనికులకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ



సంఘీభావ ర్యాలీ దృశ్యం

**సిద్దిపేట అర్బన్, మే 13, ప్రభాతవార్త:** మే 25న ఆపరేషన్ సింధూర్ పేరిట భారత సైనికులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికి గర్వకారణమని ది సిద్దిపేట టాక్సీ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బు రమేష్ , ఉపాధ్యక్షులు బైరి నరేష్‌లు అన్నారు. మంగళవారం రోజున సైనికుల ధైర్య సాహసాలకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో సభ్యులు రమేష్, రవి, యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

# పూజారులు వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**నారాయణఖేడ్, మే13 ప్రభాతవార్త :** ధూప దీప నైవేద్యానికి నారాయణఖేడ్ నియోజకవర్గం బంజారా తండాలోని మందిరానికి పూజలు నిర్వహించే అర్చుకులు పూజారులు ప్రభుత్వం వేతనానికి ప్రతి ఒక్క పూజారి అప్లై చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లో ఆయన మాట్లాడుతూ మే 24 తేదీవరకు అవకాశం ఉందని బంజారా పూజరులకు తెలియపర్చలన్నారు. గతంలో కొన్ని తండాల పూజరులకు మాత్రమే వచ్చాయని, వారు రెన్యూవల్ చేసుకోవాలని, అలాగే కొత్తవి అప్లై చేసుకోవాలని తెలంగాణ రైతు కమిషన్ మెంబెర్ రాములు నాయక్ తెలిపారు. ఈ నెల 20 తేదీన పూజారులు నారాయణఖేడ్ హనుమాన్తప్ప వెంచర్‌కు వచ్చి ఫామ్‌ను ఇచ్చి వెళ్లాలని తెలిపారు.పూజారులు, గుడి రెండు ఫోటోలు, ఆధార్ కార్డు ,బ్యాంకు పుస్తకం ఫామ్ 43,మరియు అప్లై కేషన్ నింపి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ మెంబెర్ ప్రకాష్ రాథోడ్,నారాయణ,సురేష్,బాబు,శేసేరావ్ పూజారులు, బంజారా సహోదరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ సిగ్నల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

## ట్రాఫిక్ సిగ్నల్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర్

**సంగారెడ్డి టౌన్, మే 13, ప్రభాతవార్త:** పట్టణంలోని ఐబి, పోతిరెడ్డి పల్లి చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్‌లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా మంగళవారం పారంభించారు. కార్యక్రమానికి టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌పి పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీని అదిగమించి ప్రజలు సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రధాన చౌరస్తాల్లో ఆధునిక సాంకేతికతతో కూడిన ట్రాఫిక్ సిగ్నల్స్‌లను మంత్రి సిలారపు దామోదర్ రాజనర్సింహా ప్రారంభించారన్నారు. వాహన చోధకులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్‌పి సత్యయ్య గౌడ్, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సుమన్, పట్టణ ఎస్‌ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### బిటి రోడ్డు పనులను ప్రారంభించిన మంత్రి...

**కంది, మే 13,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి కలివేముల భూ లక్ష్మమ్మ దేవాలయం వరకు 4.5 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ రాంచందర్‌నాయక్ పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలి

### సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

**నంగునూర్, మే 13, ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ ర్వాల్ అన్నారు. మంగళవారం పాలమాకులలో ఐకెపి కొనుగోలు కేం ద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశారని, ఎంత మంది రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేశారని ఐకెపి ఎపిఎం మహిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లా డుతూ అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయి మొలకెత్తడంతో పాటు రంగు మారుతుందని వెంటనే కొనుగోళ్లు చేయాలన్నారు. ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లర్లకు పంపి ట్రక్కు షీట్లను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేయడంలో డబ్బులు జమ చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఆమె వెంట డిపిఓ దేవికిదేవి, తహశీల్దార్ సరిత, ఎఓ గీతా, ఇంచార్జి ఎంపివో ప్రభాకర్‌రావు, ఎంపిడిఓ లక్ష్మప్ప, ఆర్ఐ లింగం, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, సెంటర్ నిర్వహకులు గంగవ్వ, ఉమా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### -మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



మనూర్‌లో గోదామును సందర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, మే 13, ప్రభాతవార్త:** రైతుల నుంచి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచిం చారు. మంగళవారం మనూర్‌లోని గోదాములను మాజీ ఎమ్మెల్యే సంద ర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి నుంచి 2 నుంచి 5 కిలోల ధాన్యంను అధికంగా తీసుకుంటున్నారని రైతులు ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. రైతుల నుంచి అధికంగా ధాన్యంను తీసుకోవడం తగదని హెచ్చరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి సకాలంలో డబ్బులను అందచేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్‌రావుపాటిల్, మాజీ జడ్పీటిసిసభ్యులు నాగేందర్, మాజీ ఎంపిటిసిసభ్యులు ముజామిల్,నాయకులు మన్నాన్,నర్సింలు పాల్గొన్నారు.

### దేవాలయానికి ఆభరణాల అందజేత

**చిన్నశంకరంపేట, మే 13,ప్రభాతవార్త:** మండల పరిధి కొర్విపల్లిలోని దుర్గామాత ఆలయంలో గత సెప్టెంబర్‌లో గుర్తు తెలియని దుండగులు అమ్మవారి కిరిటం, ఆభరణాలను చోరీ చేశారు. రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ నారాయణగౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నెలరోజుల క్రితం దుండగలను పట్టుకొని అమ్మవారి ఆభరణా లను స్వాధినపర్చుకున్నారు. మంగళవారం ఆభరణాలను పూజారి శివ ప్రసాద్‌శాస్త్రికి అందించారు. దీంతో సీఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ నారాయణగౌడ్‌లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.




సిఐ, ఎస్ఐలను సన్మానిస్తున్న గ్రామస్థులు

# సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టిజిఐఐ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి.. రూ. 90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన**

**కొండాపూర్, మే 13,ప్రభాతవార్త:** 90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు గ్రామాల మధ్య రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మారేపల్లి నుంచి సీతంకుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐ చైర్మన్ నిర్మలారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా నే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందన్నారు.గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం,యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగవంతమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందనీ పేర్కొన్నారు.టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ వై ప్రభు, మార్కెట్ చైర్మన్ కుమార్ నరసింహారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి చైర్మన్ రాంరెడ్డి,ఆర్డిఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




## పిల్లల్ని సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలి : ఎసిపి

**సిద్దిపేట అర్బన్, మే 13, ప్రభాతవార్త :** తల్లిదండ్రులు పిల్లలను సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని సిద్దిపేట ఏసిపి మధు అన్నారు.మంగళవారం సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గార్డెన్‌లో బాలసంస్కార్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన బాల సంస్కార్ కార్యక్రమంలో పిల్లలకు కళలు, విన్యాసాలు, యోగా, అబాకస్, కర్రసాము, నృత్యాలు మొదలగు ప్రదర్శనలు నిర్వహిం చారు. కార్యక్రమ ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏసిపి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో సన్నిహితంగా ఉండాలన్నారు. గతం లో ఉమ్మడి కుటుంబాలుగా ఉన్నప్పుడు వేసవి సెలవులలో కుటుంబ పెద్దలు శరీర వికాసానికి తోడ్పడేవారన్నారు. ప్రస్తుతం పిల్లలు సెల్‌ఫోన్‌లకు బానిస అవుతున్నారని ఇది భవిష్యత్ తరాలకు ప్రమాదమని హెచ్చరించారు. కార్య క్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మెన్ మంజులరాజనర్సు మనిషి జీవితంలో బాల్యం అద్భుతమైనదన్నారు. కార్యక్రమంలో యోగా సొసైటీ చైర్మెన్ అరవింద్, అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రెస్ అకాడమి పూర్వ సభ్యులు అంజయ్య, నాయకులు అశోక్ ,ఐలయ్య, సతీష్, సంధ్యతో పాటు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస్ రుణాలపై సమీక్ష

**గజ్వేల్ టౌన్, మే 13 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గోల్కొండ నర్సయ్య మంగళవారం రాజీవ్ యువ వికాస్ రుణాలపై బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న ఫారాలను త్వరగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సీవో, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య



బల్దియా కమిషనర్ తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, మే 13, ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రామచంద్రపురం, భారతీనగర్, పటాన్‌చెరు డివిజన్లపరిధిలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్ లోని జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, నిధుల సమస్యపై ఆయనకు వివరిం చారు. ప్రధానంగా నూతన కాలనీలలో రహదారులు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కుల ఏర్పాటు, వీధి దీపాలు ఏర్పాటుకు వెంటనే నిధులు విడు దల చేయాలని కోరారు. పలు కాలనీలలో నిధుల కొరత మూలంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ కర్ణన్ త్వరలోనే నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

## మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా దామోదర్

**చిన్నశంకరంపేట, మే 13,ప్రభాతవార్త:** జాతీయ మానవహక్కుల కమిటీ మండల అధ్యక్షునిగా దామోదర్ ఎన్నికైనట్లు కమిటి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య మంగళవారం తెలిపారు. మండలాధ్యక్షునిగా సిరిగద్దె దామోదర్, ప్రధాన కార్యదర్శిగా పుట్టి నిల్, ఉపాధ్యక్షులుగా మంగళి లక్ష్మణ్‌లు ఎన్నికైట్లు వారు తెలిపారు. తనను గుర్తించి మండలాధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల కమిటి మెదక్ జిల్లా అధ్యక్షుడు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





దామోదర్‌కు నియామకపత్రాన్ని అందిస్తున్న జిల్లా అధ్యక్షులు సాయిప్రసాద్



భూమి చదును పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి

## పాత ఆసుపత్రి కూల్చేసి నూతన భవనం నిర్మించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**హుస్నాబాద్ రూరల్, మే 13, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌కు 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైన నేపథ్యంలో మంగళవారం సిద్ది పేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి పట్టణంలోని ప్రభుత్వ ఆసు పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పాత ఆసుపత్రి కూల్చి వేసి దాని స్థానంలోనే కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టీజీ ఎంఎస్ ఐడిసి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పాత భవనాన్ని కూల్చేస్తున్న సందర్భంగా భవనంలో ఉన్న విభాగాలను నూతనంగా నిర్మించిన మాత శిశు ఆసుపత్రి భవనంలోకి మార్చుకోవాలన్నారు. అనంతరం మండలం లోని ఉమ్మాపూర్ శివారులో ఉన్న గుట్టల ప్రాంతాన్ని పరిశీలించి భూమి చదును పనులు వేగవంతం చేయాలని నెల రోజులలో పనులు పూర్తి చేసి ఆ స్థలాన్ని ఇంజనీరంగ్ కళాశాల నిర్మానానికి శాతవాహన యూని వర్సిటీకి అందజేయాలన్నారు. పట్టణంలోని బంజారాభవన్ వెనకాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ కోసం స్థలాన్ని పరిశీలించి స్థల నమూనా ఆధారంగా భవన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు.అనంతరం ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. మండలంలోని జిల్లలగడ్డలో నేషనల్ అకాడమిక్ సెంటర్ భవన నిర్మాణా నికి సేకరించిన రెండు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.ఆ స్థలాన్ని త్వరగా చదును చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులను ఆదే శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రాంమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ ఉన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

**పాపన్నపేట, మే 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పొడ్చెన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఎల్లమ్మతల్లి కళ్యాణం, బోనాలు ఘనంగా నిర్వ హించారు.అమ్మవారి ఆలయ నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా ఎల్లమ్మకు కళ్యాణం,సాయంత్రం బోనాల కార్యక్రమం నిర్వహించగా గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామల ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల కార్యక్రమం తిలకించి తరించిపోయారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులుగ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

## గుర్తు తెలియని మహిళ హత్య

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 13, ప్రభాతవార్త:** గుర్తు తెలియని దివ్యాంగురాలైన మహిళ హత్యకు గురైన సంఘటన రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో జరిగింది. పోలీసుల కథనం ప్రకా రం... మంగళవారం ఉదయం ఓ మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు రామాయంపేట పోలీసులకు సమాచారం అందించారు. విష యం తెలుసుకున్న రామాయంపేట ఎస్సై బాలరాజ్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ విష యం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మహిళ మృతదేహాన్ని పరిశీలించారు. మహిళ హత్య ఏ విధంగా జరిగిందనే విషయాలను ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. మహిళను దుండగులు తలపై బండరాయితో కొట్టి హత్య చేసి పడేశారని తెలిపారు. అంగవైకల్యంగల మహిళను ఎవరైనా ఎక్కడైనా హత్యచేసి, ఇక్కడికి తీసు కొచ్చి మృతదేహాన్ని వదిలివెళ్లారా? లేదా ఇక్కడే మహిళను బండరాయితో మోది హత్య చేసి ఉంటారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

**మహిళను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలి : సిఐ**

రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో గుర్తుతెలియని మహిళ మృతదేహానికి సంబంధించిన వివరాలను సిఐ వెంకట రాజాగౌడ్ వెల్లడించారు. వికలాంగురాలైన మహిళను గుర్తుతెలియని దుండగులు బండరాయితో మోది హత్య చేశారని తెలిపారు. మృతురాలు రెండు కాళ్లు అంగవైకల్యం కలిగి ఉన్నాయని కుడి చేయిపై రజిత, ఎడమ చేయిపై మహేష్ అని పచ్చబొట్టు వేసుకోని ఉందన్నారు. మహిళ పసుపు రంగు చీర, ఆరెంజ్‌కలర్ జాకెట్, ఎరుపురంగు గాజులు కలిగి ఉందని పేర్కొ న్నారు. మహిళ వయస్సు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసు ఉంటుందని, మహిళ మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే రామాయంపేట పోలీసులకు ఫోన్ 8712657933, 8712657934 నెంబర్లకు వెంటనే సమాచారం అందించాలని తెలియపరచారు.

## పిడుగు పాటుకు ఎద్దు మృతి

**చిన్నకోడూరు, మే 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సలేంద్రిలో మంగళవారం సాయంత్రం పడిన పిడుగుపాటుకు రైతు కొత్త యాదగిరికి చెందిన ఎద్దు మృతి చెందింది. యాదగిరికి రూ.70 వేల ఆస్థినష్టం జరిగినట్లు తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మృతి చెందిన ఎద్దు

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

**పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలి**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**చిన్నశంకరంపేట, మే 13, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కొను గోలు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధి గవ్వలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, వాయుపుత్ర రైస్ మిల్లుకు సంబంధించిన గోదాంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ కేంద్రాలలోనే క్రయవిక్రయాలు జరపాలన్నారు. మధ్యదళారులను నమ్మి మోసపోవద్దన్నారు. తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవ న్నారు. జిల్లాలో 3లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, 36,192 మంది రైతులకు 181 కోట్ల రుపాయలు రైతుల ఖాతాలలో సకాలంలో జమ చేయడం జరి గిందన్నారు. 71 రైస్ మిల్లులకు దాన్యం ఎగుమతి చేస్తున్నట్లు వివరించారు. ధాన్యం అన్‌లోడింగ్ విషయంలో సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ శాఖ అధికారిని నియమించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 13వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్స్‌ను లిజుకు తిసుకొని అందులో నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం అన్ని మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఆందళన చెందవద్దన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పోందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**రికార్డుల పరిశీలన**

చిన్నశంకరంపేటలోని ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. లారిలు, బార్దాని కోరత లేకుండా చూడాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ మన్నన్ ఉన్నారు.



ఎంపిడిఓకు సమ్మె నోటీసు అందచేస్తున్న సిఐటియు నాయకులు

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### -సిఐటియు నాయకులు గణపతి

**నాగల్‌గిద్ద, మే 13, ప్రభాతవార్త:** ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు గణపతి సూచించారు. మంగళవారం ఎంపిడిఓకు సమ్మె నోటీసును అందచేసిన సందర్భంగా గణపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వర్కర్లకు, ఆశావర్కర్‌లకు రూ.26వేల కనీస వేతనం అందచేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పంచాయతీ కార్మికులకు రెగ్యులర్‌గా జీతాలు అందచేయాలని, నెల నెల జీతాలు అందక కార్మికుల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 20న జరిగే సమ్మెలో పంచాయితీ కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి, హాస్పిటల్, ఎంప్లాయిస్ అండ్ వర్కర్‌లు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని గణపతి, నగేష్, రాజులు సూచించారు.

## జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలుసుకున్న కార్పొరేటర్



జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌ను కలుసుకున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, మే 13,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసి నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్‌వి కర్ణన్‌ను మంగళవారం రామచంద్రాపరం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మర్యాదపూర్వకంగా కలుసుకుని డివిజన్‌లో ప్రధానంగా ఉన్న మౌలిక సదుపాయాలు, సమస్యలను వివరించారు. డివిజన్ పరిధిలోని కాలనీల్లో నిర్వహిస్తున్న బస్తీదర్శన్ నిర్వహిస్తున్నట్లు, బస్తీదర్శన్‌లో పాల్గొనాలని కమిషనర్ కర్ణన్‌ను కోరడంతో అందుకు కమిషనర్ అంగీకారం తెలిపారని కార్పోరేటర్ పుష్పనగేష్ వివరించారు.

## మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



ఎమ్మెల్సీ దంపతులను సన్మానించిన ఈవో శశిధర్‌గుప్త తదితరులు

**అమీన్‌పూర్, మే 13 ప్రభాతవార్త :** మంగళవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయాన్ని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌యాదవ్, సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, అర్చకులు వారికి మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేసే ఆశీర్వచనం పలికారు. అనంతరం ఈవో శశిధర్‌గుప్తా ఎమ్మెల్సీ దయాకర్ దంపతులను సత్కరించారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పచ్చిరొట్ట, కోళ్ల పెంపకంపై అవగాహన



పచ్చిరొట్ట ఎరువుపై అవగాహన పొందుతున్న అన్నదాతలు

**నాగల్‌గిద్ద, మే 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మావినెల్లిలోని రైతువేదికలో పచ్చిరొట్టె ఎరువులు, కోళ్ల పెంపకంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో అన్నదాతలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**చౌటకూరు, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయానికి పసుపుబొట్టు, అన్నపూర్ణ కాశీవిశ్వేరాలయం నుంచి రేణుక ఎల్లమ్మతల్లి జమదగ్ని మహర్షి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కళ్యాణోత్సవ క్రతువును చేపట్టారు. మహిళలు,పిల్లలు, పెద్దలు కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాలను ఎల్లమ్మ తల్లి ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు మాజీ ఎంపి, బిజెపి నేత బిబి పాటిల్, ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, మాజీ ఎంపిపి సీడిసి మాజీ చైర్మన్ భూంరెడ్డి సుభాష్‌రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ప్రముఖులను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు.

## కనుల పండువగా రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు


**కంది, మే 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్యాతోల్ గ్రామంలో కొలువున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో సంక్షేమం నిల్లు, సంక్షోభం ఫుల్లుగా ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి చేసిన తప్పు లతో ప్రజలకు ముప్పుగా మారిందని విచారం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, రాజుగౌడ్, ప్రభాకర్, కృష్ణాగౌడ్, మోహన్‌రెడ్డి, సికిందర్, శ్రవణ్‌రెడ్డి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**జహీరాబాద్, మే 13, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందినవారికి సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. ఎండి ఆహ్మద్‌కు 40వేలు, గొల్ల భారతమ్మకు 42వేల 5 వందలు, గుంజోటి నర్సింలుకు 41వేలు, శ్రీహరి జోషికి 42వేల 5వందలు, చంద్రప్పకు 60వేలు, ఎరుల సంగన్నకు 60 వేలు, రాఫీకాబేగంకు 60 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి రాములు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, ఇమాన్ పటేల్, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్



మాట్లాడుతున్న రాములునాయక్

**చౌటకూరు, మే 13, ప్రభాతవార్త:** అన్నదాతలు యాజమాన్య పద్దతులు పాటిస్తూ వ్యవసాయం చేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతు కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని సుల్తాన్‌పూర్‌లో సంగుపేటలోని ఏరువాక కేంద్రం, కంది లోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాములు నాయక్ హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. పంటల సాగులో యూరియాను తక్కువగా వినియోగించడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, ఫలితంగా ఆదాయం మెరుగుపడుతుందని, అవసరం మేరకే రసాయన ఎరువులను వాడితే నేలతల్లి ఆరోగ్యాన్ని (భూసారాన్ని) కాపాడుకోవచ్చన్నారు.పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. చిరుధాన్యాల సాగుతో అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన సందర్భంగా రశీదులను విధిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ వేసవిలో చేసిన దుక్కులతో అనేక ప్రయోజనాలు ఉంటాయని, పంటలసాగులో యాజమాన్య పద్దతులు పాటించాలని సూచించారు. సాగునీటిని ఆదా చేయడంతో భావితరాలు అందుకునే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన వరి వంగడాలపై వివరించారు. చెట్ల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు.జోగిపేట వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఎ) జి.రమాదేవి మాట్లాడుతూ వ్యవసాయంలో మెలకువలు పాటిస్తే సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.ప్రవీణ, ఏఈఓ ప్రవీణ్, వ్యవసాయ విద్యార్థులు, రైతులు, ఏరువాక కేంద్రం వైపి-1 ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



పాస్టర్‌ల సంఘం సమావేశం దృశ్యం

## పాస్టర్స్ మండల అధ్యక్షుడిగా నవీన్‌కుమార్

**హుస్నాబాద్ టౌన్, మే 13, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎలీమ్ ప్రార్థన మందిరంలో మంగళవారం హుస్నాబాద్ మండల పాస్టర్స్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.సమావేశానికి నియోజకవర్గ పాస్టర్‌ల సంఘం అధ్యక్షులు ఖాత సాల్మన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షునికి నిర్వహించిన ఎన్నికలో సంఘం మండల అధ్యక్షునిగా పాస్టర్ బి నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ మలాకి , కోశాధికారిగా టి ఎలీషాలతో పాటు పాలకవర్గ సభ్యులుగా ఇజ్రాయేల్‌లు ఎన్నికయ్యారు. నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన నవీన్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వారికి అప్పగించిన బాద్యతలను సక్రమంగా నిర్వహిస్తామని తన నియామకానికి సహకరించిన తోటి పాస్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లమ్మ చెరువు కట్ట వెడల్పు పెంచండి



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, మే 13, ప్రభాతవార్త :** ఎల్లమ్మ చెరువు కట్ట వెడల్పు పెంచాలని కోరుతూ మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఏటా ఎల్లమ్మ చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలను పట్టణ ప్రజలు వేలాధిగా చేరుకుని అక్కడే నిర్వహించుకుంటారని కట్ట బ్యూటిఫికేషన్ పనులు జరుగుతున్న తరుణంలో కట్టకు వాటర్ ఫౌంటేషన్, ఫిల్లరు వేయడంతో ఇరుకుగా మారిందన్నారు. కట్టపై ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం నుండి కట్ట వెడల్పు పెంచి పట్టణ ప్రజలకు యదావిధిగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోలోజు రవిందర్, వరియోగుల అనంతస్వామి, రాంప్రసాద్, నాగార్జున్, లక్ష్మయ్య, అరుణ్, నరేష్, రాజేందర్, అనీల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, మే 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నరిగె సంధ్యారాణి ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువమొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.30వేల చెక్కు మంజూరు కాగా అట్టి చెక్కును మంగళవారం మండల తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం లబ్దిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షుడు కరుణాకర్, బాలస్వామి పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వరుడిని దర్శించుకున్న బీదర్ ఎమ్మెల్యే



కేతకి ఆలయంలో పూజలు చేస్తున్న బీదర్ ఎమ్మెల్యే శైలేంద్ర బెందలే

**ఝురాసంగం, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం కర్ణాటకలోని బీదర్ సౌత్ ఎమ్మెల్యే శైలేంద్ర బెందలే దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ ప్రాంగణలోని అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, హనుమంతరావు పాటిల్, మల్లయ్యస్వామి, ఆలయ

## బోరంచ ఆలయ కమిటీ బాధ్యులకు సన్మానం

**మనూర్, మే 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ బాధ్యులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా బెల్లాపురం మల్లన్న, ధర్మకర్తలు చెట్టుకింది సిద్దప్ప, దండు సిద్దన్న, పోతనపల్లి పెంటన్న, ఎక్స్ అఫీసియో సభ్యులు శ్రీకాంత్ స్వామి, మాజీ సర్పంచ్ బుడలా పండరి, రోటికాడి పోచన్న, బెల్లపురం విఠల్, బి.బసన్న, ఎర్ర సతీన్మ చెంటోకింది కృష్ణ, ఎర్ర పోచన్న, రైపల్లి భూమయ్య, చెటోకింద రాములు, చెటోకింది లింగామయ్యలు సభ్యులకు సన్మానం చేశారు.



బోరంచ ఆలయ నూతన కమిటిని సన్మానిస్తున్న దృశ్యం



ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా ఆంజనేయ స్వామికి అభిషేక పూజలు

**కోహెడ, మే 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం రామాలయంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ హనుమాన్ మహా స్వామికి విశేష పూజలు ఘనంగా నిర్వహిచారు. పురోహితులు డాక్టర్ కోహెడ ప్రసాద రావు వైదిక పూజలు నిర్వహించారు. వంశీధర్‌రెడ్డి దంపతులు శ్రీ హనుమాన్ మహాస్వామికి పంచామృత అభిషేకం,మన్యు సూక్త అభిషేకం,షోడశ ఉపచార పూజలు, అవధారాలు, మంత్ర పుష్పం,నమంగళహారతులు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాల ధారులకు బిక్ష వితరణ, భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్, వేముల వీర స్వామి, యువసేన సభ్యులు మొలుగూరి హరికృష్ణ, గుగ్గిళ్ల కార్తీక్, మద్రి అనిల్, భీంరెడ్డి జీవన్‌రెడ్డి, గడిపే సుజిత్, కొనవేణి బాలకిషన్, మాజీ ప్రజా ప్రతినిధులు, మాలధారులు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష



రూట్ ఆఫీసర్లకు పరీక్ష పేపర్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణారావు

**గజ్వేల్ టౌన్, మే 13 (ప్రభాతవార్త):** పట్టణంలోని జిఎంఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం పాలిసెట్ (ఇంజనీరింగ్)లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో, పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్‌వి.కృష్ణారావు, ఏరియా కో-ఆర్డినేటర్ సారంగపాణిలు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ఇంజనీరింగ్ కోర్సులలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. ప్రవేశ పరీక్షకు 1195 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1129 మంది హాజరు కాగా 94.47 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందజేస్తాం

### ఆర్డీవో మహిపాల్



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్

**నర్సాపూర్ మే 13 ప్రభాతవార్త :** కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి రీచ్ 2 కెనాల్‌లో భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతులకు నష్టపరిహారం అందజేస్తామని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదికలో భూములు కోల్పోతున్న శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామ రైతులతో విచారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఈ గ్రామ భూనిర్వాసిత రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ కెనాల్ లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు తగినంతగా నష్టపరిహారం చెల్లిస్తామని ఆర్డీవో మహిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట డిప్యూటీ తాసిల్దార్ షఫియోద్దీన్, ఆర్ ఐ కిషన్, తిమ్మాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ నిర్మాణానికి శంకుస్థాపన

**నర్సాపూర్, మే 13 ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం ముందు ధ్వజస్తంభ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ధ్వజస్తంభ నిర్మాణానికి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాప గారి రమేష్ గౌడ్ మాట్లాడుతూ రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలీయులు నూతనంగా శ్రీ భక్త మార్కండేయ ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ మేరకు ఆలయం ముందు ధ్వజస్తంభ నిర్మాణం కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పాప గారి రమేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ పెంటేష్, గ్రామ పెద్దలు శేఖ గౌడ్, పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ నిర్మాణానికి పూజ చేస్తున్న బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్




మాట్లాడుతున్న సంక్షేమ సిద్ధి యోగ సభ్యులు మనోహర్

## ఎదిగే పిల్లలకు శారీరక దారుఢ్యం అవసరం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎదిగే పిల్లలకు శారీరక దారుఢ్యం..మానసిక ధృఢత్వం ఎంతో అవసరమని సంక్షేమ సిద్ధి యోగ సభ్యులు పెద్ది మనోహర్ అన్నారు.ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు బాల బాలికలకు శారీరక దారుఢ్యం మనోవికాసం, ఆధ్యాత్మికత, మానసికోల్లాసం పెంపొందించడానికి సిద్దిపేటలో సంక్షేమ సిద్ధియోగ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని లాల్‌కమాన్ సమీపంలోగల సుందర సత్సంగ భవనంలో 10 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగాసనాలు సూర్య నమస్కారాలు, ఆత్మ రక్షణ కోసం కర్రసాము విద్య మానసిక వికాసం కోసం చిత్రలేఖనం,జానపద నృత్యం, భగవద్గీత,పూజా విధానం నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సిద్దిపేట పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ప్రభుదాస్, బిర్యాని మనోహర్, రాజేంద్రప్రసాద్, పోతుల రాజు, సురేష్ పాల్గొన్నారు.

## వైభవంగా అన్నమాచార్యుల జయంత్యోత్సవం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**




అన్నమయ్య సంకర్తీన అర్చన చేస్తున్న దృశ్యం

సిద్దిపేట శ్రీఅన్నమాచార్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీఅన్నమాచార్య స్వామికి అన్నమయ్య పవన్ శిష్య బృందం అభిషేకం అర్చన సేవలు చేసి పూలమాలలు సమర్పించారు. సాయంత్రం అన్నమయ్య పవన్ శిష్య బృందం శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి అన్నమయ్య సంకీర్తన అర్చన చేశారు. కార్యక్రమాన్ని ఇస్కాన్ సాధువు రంగ తీర్థ ప్రభుజీ పాల్గొని తిలకించి అన్నమయ్య పవన్ శిష్యుల్ని అభినందించారు. అనంతరం అన్నమయ్య దంపతలును, శిష్యులను ధర్మకర్తలు అమరేష్ విష్ణు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు.

## కాల్పుల విరమణపై ప్రజలకు వివరణ ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు



మాట్లాడుతున్న అత్తు

**సిద్దిపేట అర్బన్, మే 13, ప్రభాతవార్త :** ఉగ్రవాదులకు కొమ్ముకాస్తున్న పాకిస్తాన్‌తో యుద్ధం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా కాల్పుల విరమణ చేయడంపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనక్కి తగ్గారో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) కోరారు. సిద్దిపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ భూభాగంలోకి చొచ్చుకొని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులపై ప్రపంచమంతా తీవ్రంగా ఖండించిందని గుర్తు చేశారు. ప్రతీకార చర్యలో భారత సైనికులు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పాకిస్తాన్‌పై భారత దేశం యుద్ధంలో గెలుస్తున్నప్పుడు ఎందుకు వెనక్కి తగ్గడం సరికాదన్నారు. దేశ భద్రతపై ట్రంప్ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలన్ని ఒకటిగా ఉండాలన్నారు. ప్రధాని మోడీ ఆకస్మాత్తుగా కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మధు,గయాజుద్దీన్, హర్షద్, నజ్జు, రవితేజ పాల్గొన్నారు.

## నేటి పొదుపే వృద్ధాప్యంలో జీవనోపాధి



బూసిరెడ్డి నరోత్తంరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**నంగునూర్, మే 13, ప్రభాతవార్త :** ప్రతివ్యక్తి సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత పొదుపు చేసుకున్నప్పుడే అది వృద్ధాప్యంలో ఉపయోగపడుతుందని అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూసిరెడ్డి నరోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంక్షాపూర్‌లో 18 ఏళ్లు నిండిన పురుషులు ఎంతో కొంత పొదుపు చేసుకోవడం నేర్చుకోవాలన్న ఉద్దేశంతో 2000 సంవత్సరంలో మనిషి ఒక్కంటికి నెలకు రూ.50 చొప్పున 46 మందితో కలిసి సంఘంగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నేడు సంఘం 324 మందితో ఒక కోటి 16 లక్షలతో నడుస్తుందన్నారు. సంఘం పరిసర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం బూసిరెడ్డి నరోత్తంరెడ్డిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారించారు. అనంతరం సంఘానికి అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రారెడ్డితో పాటు 11 మంది పాలకవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సమితి అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి, బెజగామ రాములు, బందారం సూరయ్య, సునందరెడ్డి, నరసింహారెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అనంతసాగర్ చెరువులకు సాగు నీరు అందించాలి

**చిన్నకోడూరు, మే 13, ప్రభాతవార్త :** రంగనాయకసాగర్ నుంచి కాల్వ నంబరు ఎల్ఎస్ఎన్ 5ను మండల పరిధిలోని అనంతసాగర్ అప్పలయ్య చెరువు, లింగయ్యకుంటను కలుపుతూ నిర్మించాలని బిజెపి మండల అధ్యక్షుడు సూరగోని శేఖర్,నాయకులు మడిపల్లి బాపయ్య ఆధ్వర్యంలో మంగళవారం రంగనాయకసాగర్ ఎస్ఈ హెచ్.బస్వరాజు,రవీందర్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా మడిపల్లి బాపయ్య మాట్లాడుతూ రంగనాయకసాగర్‌నుంచి గ్రామంలోని చెరువులకు కాల్వలద్వారానీటిని అందించాలన్నారు. కాల్వభూసేకరణ పనులుచేపట్టి త్వరగా పూర్తిచేయాలన్నారు.



రంగనాయక్ సాగర్ ఎస్ఇకి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు